RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
20-8-2023
సంపుటి:08
సంచిక: 348
పేజీలు: 4
వెల: రూ.5/-

CEO & Editor : G. PRUDHVIRAJ

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole




3లో

## వరుసగా రెండో ఏడాదీ ఉచితంగా ట్యాబ్‌లు

- 8వ తరగతి విద్యార్థులకు అందించేందుకు చర్యలు
- రూ.750 కోట్లతో ఐదు లక్షల ట్యాబ్‌ల కొనుగోలుకు ఈ-టెండర్
- జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపిన ప్రభుత్వం
- 8.7 అంగుళాల టచ్ స్క్రీన్, కనీసం 3జీబీ ర్యామ్, 32 జీబీ రోమ్ ఉండాలి
- సరఫరా చేసిన 30 రోజుల్లోగా ట్యాబ్‌లో లోపాలు వస్తే కొత్త ట్యాబ్

## క్షేత్రస్థాయిలో బీజేపీ బలాబలాలపై ఆరా

**నియోజకవర్గాలకు తరలివెళ్లిన 119 మంది బీజేపీ ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు**

**వర్క్‌షాపులో పాల్గొన్న ప్రకాశ్ జవదేకర్, కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులపై ఆరు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన 119 బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆరా తీయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు నాయకత్వం అప్పగించిన బాధ్యతల్లో నిమగ్నమవుతారు. వారంతా తమకు కేటాయించిన నియోజకవర్గాలకు శనివారంరాత్రి



3లో



## అబార్షన్ కేసు విచారణలో జాప్యమా?

న్యూఢిల్లీ, ఆగస్టు 19: అత్యాచారానికి గురైన మహిళ గర్భస్రావం చేయించుకోవడానికి సంబంధించిన కేసు విచారణను గుజరాత్ హైకోర్టు యథాలాపంగా వాయిదా వేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అత్యవసరంగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా జాప్యం చేయడమేంటని ప్రశ్నించింది. 26 వారాల గర్భాన్ని తొలగించడానికి అనుమతివ్వాలని కోరుతూ సదరు మహిళ ఈ నెల 7న చేసిన వినతిపై హైకోర్టు ఇంకా ఆదేశాలు ఇవ్వలేదు. సమయం మించిపోతుండడంతో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శనివారం ప్రత్యేక విచారణను నిర్వహించింది. బాధిత మహిళ 26 వారాల గర్భం ఉన్నప్పుడు హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం 27 వారాల రెండు రోజుల

# ఇప్పటిదాకా చూసింది ట్రైలరే..



- త్వరలో ప్రతిపక్షాలకు అసలు సినిమా చూపిస్తాం
- ఇందిరాపార్క్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్
- మతాల మధ్య చిచ్చుపెట్టే దుర్మార్గులు, చిల్లర పార్టీల మోసాలకు గురికావొద్దు
- అదే జరిగితే హైదరాబాద్ నగరం మరో వందేళ్లు వెనక్కి పోతుందని వ్యాఖ్య

హైదరాబాద్/ ముషీరాబాద్: రాష్ట్రంలో ఇప్పటివరకు తాము చూపినది ట్రైలర్ మాత్రమేనని, త్వరలోనే ప్రతిపక్షాలకు అసలు సినిమా చూపిస్తామని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు వ్యాఖ్యానించారు. పచ్చగా ఉన్న హైదరాబాద్‌లో కులమతాల పేరిట చిచ్చు పెట్టాలనుకునే దుర్మార్గులు, చిల్లర పార్టీల ఆటకట్టించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు%--%వీఎస్టీ జంక్షన్ మధ్య దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో నిర్మించిన స్టీల్ ఫ్లైఓవర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించి మాట్లాడారు. “55 ఏళ్లు అధికారం ఇచ్చినా ఏమీ చేయని దుర్మార్గులు.. ఇప్పుడు పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నా ఏమీ చేయని అసమర్థులు.. మళ్లీ వస్తున్నారు. మతం పేరిటో, కులం పేరిటో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధిలో ముందుకు పోతున్న మనకు కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఏడాదిలో వారం పదిరోజులపాటు కర్ఫ్యూ ఉండేది. ప్రజల మధ్య ఏదో ఓ పంచాయతీ పెట్టి కొన్ని రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకొనేవి. ఇప్పుడు మతాలు, కులాలకు అతీతంగా అంతా కలిసిమెలిసి ముందుకు పోతున్నాం, చిల్లర పార్టీలు, నాయకుల మాటలకు మోసపోతే హైదరాబాద్ మళ్లీ వందేళ్లు వెనక్కుపోతుంది..”అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి, కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

మిగతా 2లో




## భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల

- ఇక్కడ విజయవంతమైన పరిష్కారాలను ఎక్కడైనా అన్వయించడం సులువు
- జీ20 భేటీలో ప్రధానమంత్రి మోదీ వర్చువల్ ప్రసంగం

న్యూఢిల్లీ/బెంగళూరు: భారతదేశం విభిన్న సమస్యల పరిష్కారాల కోసం ఆదర్శవంతమైన ఒక ప్రయోగశాల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడ విజయవంతమైన పరిష్కారాలను ప్రపంచంలో ఎక్కడైనా సులభంగా అన్వయించవచ్చని నొక్కి చెప్పారు. బెంగళూరులో శనివారం జరిగిన జీ20 డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ మంత్రుల సమావేశంలో ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. భారత్‌లోని డిజిటల్ మౌలిక వసతులతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు సురక్షితమైన పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రపంచంతో తన అనుభవాన్ని పంచుకోవడానికి భారత్

## జగన్ పాలనకు ఈ శిథిలాలే సమాధి రాళ్లు



**మరో 9 నెలల్లో అరాచక పాలనకు తెర**

**మంగళగిరిలో పేదలకు 20 వేల ఇళ్లు**

**పన్నులు, చార్జీల భారాలను సమీక్షిస్తాం**

**ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులిస్తాం**

**యువగళం పాదయాత్రలో లోకేశ్**

**2500 కి.మీ మైలురాయి దాటిన యాత్ర**

**గుంటూరులో పూర్తి.. ఎన్టీఆర్ జిల్లాలోకి**

**పసుపుమయమైన ప్రకాశం బ్యారేజీ**

గుంటూరు/విజయవాడ, ప్రజావేదిక శిథిలాలే సైకో పాలనకు సమాధిరాళ్లు కానున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని హెచ్చరించారు. జగన్ రెడ్డి సైకోయిజానికి ప్రత్యక్ష నిదర్శనం ఉండవల్లిలోని ప్రజావేదిక కూల్చివేతేనని అన్నారు. యువగళం పాదయాత్రను 188వ రోజు శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా ఉండవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక శిథిలాల వద్ద లోకేశ్ సెల్ఫీ దిగారు. జగన్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 2019 జూన్ 25న మొదలైన కూల్చివేతల పర్వం ఇప్పటికీ కొనసాగుతూనే

మిగతా 2లో

## ‘తిరగబడదాం.. తరిమికొడదాం’తో ప్రజల్లోకి...

- బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై నెలరోజుల కార్యాచరణ
- ఖమ్మం తరహాలోనే చేవెళ్ల సభనూ విజయవంతం చేయాలి
- టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ గ్యారంటీ కార్డు స్కీమ్‌లను ఇంటింటికీ తీసుకెళ్లాలి: ఠాక్రే



2లో

# సంపాదకీయం

## ఏడుకొండలలో మనిషి, మృగం

తిరుమల నడకదారిలో ఈనెల 11న లక్షిత అనే ఆరేళ్ల పాపను చిరుతపులి చంపేసిన సంఘటన భక్తుల భద్రతనూ, తిరుమల అడవుల పర్యావరణాన్నీ చర్చకు తెచ్చింది. బిడ్డను పోగొట్టుకున్న తల్లిదండ్రుల హృదయవిదారక రోదన చూసి చాలామంది కలత చెందారు. పులిని తిట్టారు, టీటీడీని విమర్శించారు, అటవీశాఖను తప్పుబట్టారు. ఇదంతా ఒక ఉద్వేగ దశ, అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ సంఘటన క్రమంగా రాజకీయరంగు పులుముకుంది. వాదోపవాదాలకు తిరుమల అడవి వేదికగా మారింది. నిందలు వేస్తున్న చాలామందికి అడవి గురించిన కనీస పరిజ్ఞానం లేదు, వన్యజీవుల పట్ల అవగాహనా తక్కువే. తిరుమల అంటేనే కొండప్రాంతం, దట్టమైన అరణ్యం. అడవిలో మృగాలు మెసలవా, పురుగూపుట్రా పారాడదా? వన్యజీవుల రాజ్యంలోకి మనం అడుగుపెట్టి వాటిని శత్రుదృష్టితో చూస్తున్నాం. స్వాతంత్ర్యానికి పూర్వం తిరుమల పరిసర అడవుల్లో వందల పులులు ఉండేవి. రాజులు, జమీందార్లు, పాలెగాళ్లు, ఇతర వేటగాళ్లు ఎన్నో పులులను మట్టుబెట్టారు. అప్పట్లో పులిని చంపడం వీరోచితకార్యం. వారిని హీరోలాగా చూసేవారు. మా తాతవాళ్లకి అలిపిరి మెట్లదారిలో గాలిగోపురం సమీపంలోని ముగ్గుబావి వద్ద అంగళ్లు ఉండేవి. ఆవుల మందలు కూడా ఉండేవి. మా ఆవులతోపాటూ వివిధ మతాలవారి గోవులు కూడా అడవుల్లో మేత మేస్తుండేవి. ఈ పశువుల కోసం పులులు మాటువేసి మీదకురికి చంపివేసేవి. ఈ పులులను బెదిరించేందుకు తుపాకులు ఉండేవి. అప్పుడప్పుడు మనుషుల మీదా పులులు దాడి చేసేవి. మ్యాన్‌ఈటర్‌గా మారిన పులులను కాల్చివేసిన వారికి బ్రిటీషు ప్రభుత్వం నజరానా కూడా చెల్లించేది. తిరుపతి%--%కడప మార్గంలోని మామండూరులో పాలెగారు మనుషులు ఇటువంటి పులులను చాలాసార్లు కాల్చిచంపి ప్రభుత్వ రివార్డు అందుకున్నారు. క్రూరమృగాల నుంచీ, దోపిడి దొంగల నుంచీ యాత్రికుల రక్షణకు బ్రిటీషు ప్రభుత్వం తుపాకుల లైసెన్సులు కూడా మంజూరు చేసేది. మా తాతవాళ్ల దగ్గర కూడా లైసెన్సు తుపాకీ ఉండేది. దీంతోనే కొన్ని పెద్దపులులు, చిరుతలను కాల్చిచంపారని చెప్పేవారు. పులీ-వేటా అన్నది తిరుమల అడవుల్లో సర్వసాధారణం. ప్రసిద్ధ వేట కథల రచయిత కెన్నెత్ ఆండర్సన్ శేషాచలం అడవుల్లో పెద్దపులులను వేటాడిన తీరును ఒళ్లు గగుర్పొడిచేలా తన రచనల్లో వర్ణించి చెప్పారు. 'మ్యాన్‌ఈటర్ ఆఫ్ ఉబ్బలమెర్రు', 'మామండూరు నరభక్షకి' పేర్లతో ఆయన రచనలు సుప్రసిద్ధం. స్వాతంత్ర్యం అనంతరం వ్యవసాయాభివృద్ధిలో భాగంగా పంటపొలాల రక్షణకు వివిధ రసాయనాల వాడకం మొదలైంది. ఆ క్రమంలో వచ్చిన ఎండ్రిన్ ద్రావణం పులులు, ఇతర మాంసాహార జంతువుల పాలిట మృత్యుపాశమైంది. పులుల సమస్య ఉన్న ప్రాంతాల్లో వేటతో పనిలేకుండానే పులిని చంపే సులువు దొరికింది. పులిచంపిన ఆవు కడుపులో ఎండ్రిన్ పోసి కప్పేసేవారు. తాను చంపిన జంతువు కళేబరాన్ని తినడానికి పులి వచ్చేది. ఎండ్రిన్ ఉన్న జంతు మాంసం తిని బాధతో లుంగలు చుట్టుకుని మృత్యువాత పడేది. ఎండ్రిన్‌తో పాటూ విషపు గుళికలు కూడా వాడేవాళ్లు. ఇందువల్ల పులులతో సహా ఎన్నో వన్యజీవాలు అంతరించిపోయాయి. అందువల్లే ఒకప్పుడు పెద్దపులుల గాండ్రింపులతో దద్దరిల్లిన శేషాచలం అడవుల్లో నేడు ఒక్క వ్యాఘ్రమూ కానరాదు. నల్లమల నుంచి ఇప్పుడిప్పుడే పెద్దపులి సంచారం శేషాచలం అడవుల్లోకి విస్తరిస్తోంది. చిరుతపులులు మాత్రమే ఈ అడవుల్లో ఉన్నాయి. తిరుమల అడవుల్లో ఒకప్పుడు పులుల సంఖ్య భారీగా ఉండేదనేందుకు సాక్ష్యంగా ఇప్పటికీ అక్కడక్కడా రాతి పులిబోనులు కనిపిస్తాయి. బ్రిటీషువాళ్ళ ద్వారా దఖలుపడ్డ తిరుమల క్షేత్ర విస్తీర్ణం 10.33 చదరపు మైళ్లు మాత్రమే. మిగతా అంతా రిజర్వు ఫారెస్టు. తరువాత అరణ్య ప్రాధాన్యత దృష్ట్యా శ్రీ వేంకటేశ్వర అభయారణ్యం, శ్రీవేంకటేశ్వర నేషనల్ పార్కు, శేషాచల బయోస్ఫియర్ రిజర్వ్‌లను ప్రభుత్వం ప్రకటించింది. ఈ రక్షితాటవుల పరిరక్షణ కోసం ఎన్నో నిబంధనలతో కూడిన చట్టాలు సైతం ఉన్నాయి.

# గతంలో ఇంటి స్థలాలు పొందిన జర్నలిస్టులే మరోసారి డబుల్ బెడ్రూంల కోసం ప్రయత్నాలు

**తొర్రూర్ సమ సమాజం:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం పక్కన తొర్రూరు పట్టణ మరియు మండల ప్రాంతాలలో జర్నలిస్టులుగా పని చేస్తున్న జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇళ్ల స్థలాలు జర్నలిస్టులకు ఇవ్వడం జరిగింది. తదనంతరం అట్టి ఇళ్ల స్థలాలకు ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో లబ్ధి పొంది ఇల్లులు నిర్మించుకొని వాటిని వృధాగా వదిలి వేయడం జరిగింది. ఆ ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని అదేవిధంగా కంప ఇతరత్రా వ్యర్థ పదార్థాలతో ఇండ్లు అసౌకర్యాలకు నిలయంగా ఉన్నాయని ఇంద్రమ్మ స్కీంలో ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయాన్ని పొంది నిర్మాణాన్ని చేపట్టి ఆఇండ్లలో నివాసం ఉండకపోవడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో ఇంటి స్థలాలు పొందిన జర్నలిస్టులు ఈ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇస్తున్న ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్ రూమ్ లలో లబ్ధి పొందిన జర్నలిస్టులే మళ్లీ ముందు వరసలో ఉంటూ మరోసారి డబుల్ బెడ్ రూమ్ లు లేదా ఇంటి స్థలాల లబ్ధి పొందుతున్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గతంలో ఇంటి స్థలాలు పొంది ఇండ్లు నిర్మించుకున్న జర్నలిస్టులను గుర్తించి లబ్ధి జాబితా నుండి వారి పేర్లను తొలగించి లబ్ధి పొందని నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని అంటున్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నిరుపయోగంగా ఉన్న ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు లేదా నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు ఆ ఇండ్లను మంజూరు చేయాలని పలువురు కాలనీవాసులు అంటున్నారు.





## మైనార్టీల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి కల్పనతోపాటు సంస్థాగత అభివృద్ధే ధ్యేయం

**ఎం ఎల్ ఎ ప్రకాష్ గౌడ్**

**రాజేంద్ర నగర్ ఆగస్టు 1సమ సమాజం:** శంషాబాద్‌లోని బేగం ఫంక్షన్‌హాల్‌లో తొలివిడుత రూ.లక్ష సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గం లా మైనార్టీలకు పూర్తి సబ్సిడీ తో కూడిన లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమనికి మంత్రి సబితాఇంద్రారెడ్డి తో కలసి పాల్గొన్న %వీశ్రీఖ% ప్రకాష్ గౌడ్ . దీనికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు . కార్యక్రమంలో %మీూూ% మాట్లాడుతూ..మైనార్టీల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి కల్పనతోపాటు సంస్థాగత అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలకు రూపకల్పన చేసి సమర్థవంతంగా అమలు చేస్తున్నదనారు.. నేటి నుంచి మైనార్టీలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని అం దించనున్నది. అయితే మొదటి విడుత పంపిణీలో భాగంగా నేడు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అర్హులైన 120 మంది మైనార్టీల కు రూ.లక్ష చొప్పున సాయం అందిస్తునరన్నారు. మిగిలిన నియోజకవర్గం లకు కల్పి మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5.84కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తూ వారి సం స్కృతులు, ఆచార సంప్రదాయాలను గౌరవిస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భాల్లో మైనార్టీలకు కానుకలు, ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలను చేపడుతున్నది. మైనార్టీల సంక్షే మం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో జిల్లాలోని మైనార్టీ వర్గాలు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయనారు . కార్యక్రమంలో జడ్పీ చేర్మెన్ అనితా రెడ్డి , ఎమ్మెల్యేలు కాలే యాదయ్య , ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ , ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా , మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ , జెడ్పిటిసి, ఎంపీపీ జయం , నార్సింగ్ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ , పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి ,డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి , ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ , కార్పొరేటర్లు కౌన్సిలర్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి

**గృహలక్ష్మి పథకం కింద అందజేసే మూడు లక్షల లు ఐదు లక్షల రూపాయలకు పెంచాలి.**

**సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.**

**తొర్రూరు సమ సమాజం:** అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేయడానికి సోమత లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కొరకు గృహ లక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఈ పథకం కోసం ఇల్లు లేని అనేకమంది నిరుపేదలు అనేక ఆశలతో ఎదురు చూసి అతి తక్కువ సమయం ఇచ్చిన వయ ప్రయాసాల కోర్చి వేలాదిమంది పేదలు అప్లై చేసుకున్నారని అప్లై చేసుకున్న ప్రతి వారికి అర్హులందరికీ గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేసి మూడు లక్షల రూపాయలు గా కేటాయించిన దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని కప్పిపుచడం కోసం కొత్తగా గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని ఇది కూడా అసలైన నిరుపేద లబ్ధిదారులను విస్మరించి అనర్హులైన వారికే పెద్ద పీట వేయడం కోసమే ఈ పథకాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. గృహలక్ష్మి పథకం కేవలం మూడు రోజులే దరఖాస్తు చేసుకోవడం కోసం సమయాన్ని కేటాయించడంతో నిజమైన లబ్ధిదారులకు తెలియక దరఖాస్తు చేసుకొని వారు చాలామంది ఉన్నారని అన్నారు. వైన్ షాపుల టెండర్ల కోసం 15 రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం నిరుపేదల సొద్దింటి కల కోసం గృహలక్ష్మి పథకం అని సంకలేగరేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూడు రోజులే దరఖాస్తు గడువు ఇవ్వటం ఏమిటని ఎద్దేవా చేశారు. అయిన వందలాదిబంది నిరుపేదలు అప్లై చేసుకున్నారని మాకు అద్భుతాయో లేదో అని భయాందోళనలో నిరుపేదలు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులకే అప్పజెప్పడడం కారణంగా అర్హులకు కాకుండా అనర్హులకి లబ్ధి చేకూర్చే అవకాశాలు లేకపోలేదని అంటారు. ఈ గృహలక్ష్మి పథకంలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే అధికారులు అధికార పార్టీ నేతలకు లొంగకుండా గృహ లక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సర్వే సమగ్రంగా నిర్వహించాలని అన్నారు.



# నంద్యాల జిల్లా డోన్ లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**సమ సమాజం:** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ నాగభూషణం రెడ్డి లూయిస్ జాకస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాల వేసి,డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోదరులకు శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా అడ్వకేట్ నాగభూషణం రెడ్డి,సి ఐ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశస్థుడు లూయిస్ డాగురె 1837 లో ఫోటోగ్రఫీ ప్రాసెస్ ను అభివృద్ధి చేశారని,డాగురె ప్రక్రియలో సెన్సిటివ్ ఉపరితలం నుండి కాంతిని ఉపయోగించి ఫోటోలను తీసే పద్ధతికి డాగురె టైపు అనే పేరు పెట్టి 1839 ఆగస్టు 19 తేదిన ఫ్రెంచ్ ప్రభుత్వం పేటెంట్ హక్కులను డాగురే కు అందించిన ఈ రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం గా జరుపుకోవడం జరుపు కుంటున్నామని తెలియజేశారు,డోన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ లు ఔత్సాహిక యువ ఫోటో గ్రాఫర్లు మాట్లాడుతూ ఫోటోగ్రఫీతో ఎన్నో మధుర జ్ఞాపకాలను లికించచడమే కాకుండా సినిమా,మీడియా రంగాలలో ఫోటో అండ్ వీడియోగ్రఫీ అతి కీలకంగా మరిందని, ఫోటోగ్రఫీ మీద ఉన్న ఆసక్తిని వదులుకోలేక అవుట్ డోర్ ప్రోగ్రామ్స్ కు వెళ్ళినప్పుడు కొందరు ఫోటోగ్రాఫర్ సోదరులు ప్రమాదాలకు గురై, కొందరు అనారోగ్యాలతో మరణిస్తున్నారని అలాంటి వారి కోసం అన్ని రంగాలను గుర్తిస్తున్నట్టుగానే ప్రభుత్వాలు ఫోటోగ్రఫీ ని కూడా ఒక పరిశ్రమగా గుర్తించి 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, చనిపోయిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు పాలసీలు వర్తింపజేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నామని ఈ విషయం గురించిప్రభుత్వ పెద్దలను, ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రం ఇవ్వాలను కుంటున్నామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డోంట్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసెంట్ ముక్తార్ ఆర్ట్స్ జాంగిర్, వైస్ ప్రెసిడెంట్ లలిత స్టూడియో బాబు కుమార్, ఫాతిమా స్టూడియో మాబు, మిక్సింగ్ విశ్వం,జ్యోతి స్టూడియో శీను, రాము స్టూడియో రామ మోహన్,లాల్, యుగంధర్, జెమినీ ల్యాబ్ మధు, జూమ్ ల్యాబ్ రియాజ్,భాస్కర్ తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.




# మహిళలను ఇల్లు ఆశలు కల్పించి ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరైనది కాదు.

**సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మీ.**

**హైదరాబాద్ సమ సమాజం:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బండ్లగూడ ఎం ఆర్ ఓ కార్యాలయంలో ముందు రిలేదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలకు రెండు పడకల గది కట్టిస్తామని ఇస్తానని కేసీఆర్ ప్రభుత్వం హామీ ఇచ్చారు అలాగే హైదరాబాద్ పట్టణంలో లక్ష డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని ఇప్పటివరకు వెలలో ఇల్లు మాత్రమే మారిమితం అయ్యారు అవి కూడా ఇల్లు కూడా పంపిణీ చేయలేని పరిస్థితి ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వేలు చేయడం జరుగుతున్న సక్రమంగా లేని పరిస్థితి ఏ ప్రతిపాదన సర్వేలు నిర్వహిస్తున్నారు అర్థం లేకుండా ఇష్ట అనుసారంగా సర్వేలు చేస్తూ అలాగే పాత నగరంలో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసిస్తున్నారు అనేక మార్లు దరఖాస్తులు ఆన్లైన్ దరఖాస్తులు కలెక్టర్, ఆర్ డి ఓ. ఎం ఆర్ ఓ.కి విన్నవించారు మరియు ఒన్లైన్ చేసుకున్న ఫలితం లేకపోయింది. బండ్లగూడ మండలంలో దాదాపుగా 1800 ఇల్లు నిర్మిస్తున్నారని తెలియగా ఇప్పటివరకు దాదాపు పూర్తి కాగా స్థానికులను ఎలాంటి గుర్తింపు అర్హతలు పత్రాలు ఇప్పటివరకు రకరకాలు సర్వేలు చేస్తున్నారు తప్ప అర్హత పత్రం ఇవ్వలేని పరిస్థితి కూడా అర్హులైన వారికి పేద ప్రజలకు గుర్తించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కావాలని చేస్తోంది ఎన్నికల కోసం మాత్రమే ప్రకటన చేస్తూ పేద ప్రజల ఆశలు నిరాశ పరుస్తూ ఎన్నికల గెలుపొందడానికి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు తగినంత బుద్ధి చెప్పే వరకు తెచ్చుకోవద్దని ప్రజలకు న్యాయబద్ధంగా రావాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే రెవెన్యూ జి ఎచ్ ఎం సి అధికారులు సక్రమంగా సర్వే చేసి అర్హులైన పేద ప్రజలు పూర్తయిన ఇంటి వెంటనే కేటాయించాలని సిపిఎం పార్టీగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను పెద్ద ఎత్తున కదిలించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు జిల్లా నాయకులు ఎల్ .కోటిరెడ్డి. లక్ష్మమ్మ. సత్తార్. కృష్ణా నాయక్. బాబర్ ఖాన్. శశికళ .కిషన్. రామ్ కుమార్. శ్రీను .రాజేష్. నూర్జహాన్, ఫిర్దోస్. జావిదా బేగం .భాను బేగం. లక్ష్మి. శాంతమ్మ .తదితరులు పాల్గొన్నారు.



# భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంగా ఉందని ప్రకటించారు. 'భారత్ ఎంతో వైవిధ్యం కలిగిన దేశం. మాకు డజన్ల కొద్దీ భాషలు, వందలాదిగా మాండలికాలు ఉన్నాయి. ప్రపంచంలోని ప్రతి మతానికి, అసంఖ్యాక సాంస్కృతిక వారసత్వాలకు భారత్ నిలయం. ప్రాచీన సంప్రదాయాల నుంచి లేటెస్ట్ టెక్నాలజీ వరకు, ప్రతి ఒక్కరికీ అవసరమైనవి భారత్‌లో ఉన్నాయి. అనేక సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనేందుకు భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల. ఇక్కడ విజయవంతమైన పరిష్కారాన్ని ప్రపంచంలో ఎక్కడైనా సులువుగా అన్వయించుకోవచ్చు'అని ప్రధాని చెప్పారు. డిజిటల్ సాంకేతికతలో అన్ని దేశాలను భాగస్వా ములను చేసేలా వర్చువల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన రోడ్ మ్యాప్ రూపొందించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ ఎకానమీ విస్తరించే కొద్దీ భద్రతా పరమైన సవాళ్లు కూడా ఎదురవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జీ20 దేశాల మధ్య ఏకాభిప్రాయంతో విశ్వసనీయమైన, సురక్షితమైన విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సురక్షిత, సమ్మిళిత, శ్రేయస్కరమైన గ్లోబల్ డిజిటల్ భవిష్యత్తు కోసం జీ20 దేశాలకు ఇప్పుడు ఒక మంచి అవకాశం వచ్చిందని చెప్పారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థికంగా, సాంకేతికతపరంగా భారత్ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. భాషల అనువాదం కోసం 'భాషిణి'అనే కృత్రిమ మేధను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు 50 కోట్లు దాటిపోవడం కీలక మైలురాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందులో సగానికి పైగా ఖాతాలు మహిళలవేనని చెప్పారు. జన్‌ధన్ బ్యాంకు ఖాతాల సంఖ్య 50 కోట్ల మార్కు దాటిందని, ఇందులో 56 శాతం మహిళలకు చెందినవేనని శుక్రవారం ఆర్థిక శాఖ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం 2014లో జన్‌ధన్ ఖాతాల కార్యక్రమాన్ని ప్రారంభించింది.

# జగన్ పాలనకు ఈ శిథిలాలే సమాధి రాళ్లు

(మొదటి పేజీ తరువాయి)



ఉందని విమర్శించారు. 51 నెలల రాక్షస పాలనలో గూడు కోల్పోయిన లక్షలాది పేదల కన్నీరు దావానలంలా మారుతోందన్నారు. ఎక్కడైతే జగన్‌రెడ్డి విధ్వంసంతో పాలన ప్రారంభించారో అక్కడే ఆయన పతనం ప్రారంభమైందన్నారు. ప్రజావేదిక శిథిలాలే మరో 9 నెలల్లో జగన్ అరాచక పాలనకు సమాధి రాళ్లు కాబోతున్నాయని, జగన్‌రెడ్డి రాసి పెట్టుకోవాలని హెచ్చరించారు. ఇళ్లులేని పేదల కోసం మంగళగిరిలో 20వేల ఇళ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర 2,500 కిలోమీటర్ల మైలురాయిని మంగళగిరి నియోజకవర్గం సీతానగరంలో చేరుకుంది. ఈ సందర్భంగా పేదల ఇళ్ల నిర్మాణానికి హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే, ఇతర భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తానని మాటిచ్చారు. కొండవీటి వాగు వద్ద బోట్ అసోసియేషన్ ప్రతినిధులు.. వైసీపీ పాలనలో తాము నష్టపోయిన తీరును వివరించే చిత్రాలతో లోకేశ్‌కు గజమాల వేసి సమస్యలు చెప్పుకొన్నారు. కృష్ణాతీరంలో వందలాది పడవలతో యువగళం జెండాలతో ప్రదర్శన చేశారు. కొండవీటివాగు ఎత్తిపోతల పథకం వద్ద లోకేశ్ సెల్ఫీ దిగారు. దార్శనికుడి ముందుచూపునకు ఈ పథకం నిదర్శనమన్నారు.

**సైకో పాలనలో పేదల బతుకులు ఛిద్రం**

ఎన్టీఆర్ జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించిన సందర్భంగా విజయవాడ వన్‌టౌన్‌లో ఆర్యవైశ్యులు, హమాలీ అసోసియేషన్ ప్రతినిధులు, రైల్వే స్టేషన్ సమీపంలో ఎలక్ట్రికల్ వర్కర్లు లోకేశ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. నాలుగేళ్ల సైకో పాలనలో పేదల బతుకులు ఛిద్రమయ్యాయని లోకేశ్ అన్నారు. పేదవాడినని చెప్పుకొనే సీఎం జగన్ అన్న క్యాంటీన్లను రద్దు చేసి పేదోళ్ల నోటి కాడ కూడు తీసేశారని విమర్శించారు. ఇంటిపన్నులు, కరెంటు బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి పేదలపై మోయలేని భారం మోపారని, తాము అధికారంలోకి రాగానే అన్నింటినీ సమీక్షించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తామన్నారు. ముఠా కార్మికులకు చంద్రన్న బీమా వర్తింప చేస్తామన్నారు. వ్యాపార రంగానికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిధులు లేక నీరసించిన ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయిస్తామని, ఆర్యవైశ్యులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామన్నారు. జూనియర్ లైన్‌మెన్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అధికారంలోకి రాగానే ఎలక్ట్రికల్ ఉద్యోగులకు పేస్కేల్ విషయంలో న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. ఆటోవర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, బుక్ పబ్లిషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారు లోకేశ్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. సబ్సిడీపై ఎలక్ట్రిక్ ఆటోలు అందజేస్తామన్నారు. పబ్లిషర్లకు ఉన్న పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తామన్నారు. ముస్లిం మైనారిటీల ఆస్తులపై తప్ప వారి సంక్షేమంపై జగన్‌రెడ్డికి శ్రద్ధ లేదని లోకేశ్ విమర్శించారు.

**పాదయాత్రలో వంగవీటి రాధా**

లోకేశ్ పాదయాత్రలో వంగవీటి రాధా పాల్గొన్నారు. పెళ్లి హడావుడిలో ఉన్న ఆయన.. పాదయాత్ర రైల్వేస్టేషన్‌కు సమీపంలోకి రాగానే లోకేశ్‌ను కలిశారు. రాధాను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని లోకేశ్ మాట్లాడారు. నగరంలో పాదయాత్ర సాగిన దారిపొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు.

**జనప్రవాహంలా ప్రకాశం బ్యారేజీ**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో యువగళం పాదయాత్ర శనివారం పూర్తయిన సందర్భంగా లోకేశ్‌కు తెలుగు తమ్ముళ్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ప్రకాశం బ్యారేజీ మొత్తం జనప్రవాహంతో నిండిపోయింది. ఈ చివరి నుంచి ఆ చివరి వరకూ ఇసుకేస్తే రాలనంతగా జనం కనిపించారు. సాయంత్రం 5గంటల సమయంలో ఎన్టీఆర్ జిల్లాలోకి యాత్ర ప్రవేశించింది.

## క్షేత్రస్థాయిలో బీజేపీ బలాబలాలపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరివెళ్లారు. 'ఎమ్మెల్యే ప్రవాస్ యోజన'లో భాగంగా తొమ్మిదేళ్ల మోదీ పాలనలో దేశం, రాష్ట్రం సాధించిన ప్రగతి, రాష్ట్రానికి, వివిధవర్గాలకు చేకూరినప్రయోజనాలు, కేంద్ర పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీస్తారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని స్థాయిల పార్టీ నేతలు, కార్యకర్తలను కలుసుకుని అభిప్రాయాలు తెలుసుకుంటారు. క్షేత్రస్థాయి నుంచి సేకరించిన సమాచారం, వివరాల ఆధారంగా జాతీయ నాయకత్వానికి నివేదికలు సమర్పించనున్నారు. శనివారం నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, ఒడిశా, అస్సాం, పుదుచ్చేరిలకు చెందిన 119 ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్‌షాపు నిర్వహించి రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర పార్టీ నాయకులు అవగాహన కల్పించారు. కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాష్ జవదేకర్ 119 ఎమ్మెల్యేలకు 18 పాయింట్ల ఆధారంగా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి తమకు అందిన ఫీడ్‌బ్యాక్‌కు అనుగుణంగా ఈ నెల 28-31 తేదీల మధ్య నాయకత్వానికి నివేదికలు సమర్పిస్తామని ఎమ్మెల్యే వర్క్‌షాపు తెలంగాణ ఇన్‌చార్జ్, భువనేశ్వర్ ఎంపీ అపరాజిత సారంగి తెలిపారు. తెలంగాణలో బీజేపీ సొంతంగా పోరాడి అధికారంలోకి వస్తుందని, బీఆర్ఎస్‌తో పొత్తు లేదా అవగాహనకు ఆస్కారం లేదని ఆమె స్పష్టం చేశారు. వర్క్‌షాపులో పార్టీ నేతలు డీకే అరుణ, మురళీధర్‌రావు, అర్వింద్ మీనన్, నల్లు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## అబార్షన్ కేసు విచారణలో జాప్యమా?

(మొదటి పేజీ తరువాయి)

గర్భం ఉందని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. త్వరలోనే 28 వారాల గర్భం అవుతుందని, అది ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. గర్భస్రావం చేయవచ్చని వైద్యులు నివేదిక ఇచ్చినా, దాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ప్రతి రోజూ విలువైనదని గుర్తించకపోవడం ఏమిటని ప్రశ్నించింది. ఒక్క రోజు ఆలస్యమైనా దాని ప్రభావం ఉంటుందని తెలిపింది. పిటిషన్‌ను తిరస్కరించినట్టు పేర్కొన్నా.. ఆ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో పెట్టకపోవడంపైనా స్పందించింది. దీనిపై దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్‌ను ఆదేశించింది. ఏ కారణంతో కేసు విచారణను ఈ నెల23కు వాయిదా వేశారని ప్రశ్నించింది. సోమవారం మొదటి కేసుకింద దీన్ని చేపట్టనున్నట్టు తెలిపింది

# 'తిరగబడదాం.. తరిమికొడదాం'తో ప్రజల్లోకి...



హైదరాబాద్: రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇందులో భాగంగా రానున్న నెల రోజుల పాటు 'తిరగబడదాం.. తరిమి కొడదాం'కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న నెలరోజుల పాటు రాష్ట్రంలోని గ్రామగ్రామాన కాంగ్రెస్ నేతలు తిరగాలని, ప్రతి ఇంటి తలుపూ తట్టి కాంగ్రెస్ పార్టీ ఆయా వర్గాలకు చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, నల్లగొండ ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు మన్సూర్ అలీఖాన్, శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాద వ్, అజారుద్దీన్, పార్టీ ముఖ్య నేతలు పొన్నం ప్రభాకర్, వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమ నిర్వహణతో పాటు చేవెళ్లలో ఈనెల 26న నిర్వహించనున్న బహిరంగసభ విజయవంతంపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, చేవెళ్ల ప్రజాగర్జన సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని, ఈ సభలోనే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఖమ్మం తరహాలోనే ఈ సభను విజయవంతం చేయడం కోసం పార్టీ నేతలు, కేడర్ పనిచేయాలని కోరారు. ఇందుకోసం ఈనెల 21 నుంచి 25 వరకు నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాల ని సూచించారు. సెప్టెంబర్ 17న పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తామని, అప్పటివరకు బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ చేయనున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ, తిరగబడ దాం... తరిమికొడదాం కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌లలోని అంశాలను, చార్జిషీట్‌లను విస్తృతంగా ప్రచారం చేయాల ని కోరారు. కర్ణాటక తరహాలోనే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు స్కీంలను కూడా ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను కాంగ్రెస్ కేడర్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా, తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమానికి పార్లమెంటరీ స్థానాల వారీగా ఇన్‌చార్జులను నియమించినట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

## ఇప్పటిదాకా చూసింది ట్రైలరే..

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ చిక్కులకు పరిష్కారం ఒకప్పుడు అందరం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతంలో సినిమాలు చూసిన వాళ్లమేనని.. సినిమా చూసి బయటికి వచ్చాక ట్రాఫిక్‌లో ఇరుక్కుని ఇబ్బందిపడిన వారమేనని కేటీఆర్ చెప్పారు. ఈ స్టీల్ ఫ్లైఓవర్‌తో చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ చిక్కులకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు ఈ ఫ్లైఓవర్‌కు మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టినట్టు తెలిపారు. కార్మికుల తరఫున పోరాడిన నాయిని పేరు దీనితో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఇందిరాపార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని.. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్‌బండ్‌ను కలుపుతూ టూరిస్ట్ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కల్వకుర్తి నేత ఉప్పల వెంకటేశ్**

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ఉప్పల వెంకటేశ్, మరికొందరు ఇతర పార్టీల నాయకులు శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని.. ఢిల్లీ గులాములకు, తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలు ఆగం కావొద్దని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తమదని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించాలన్నారు.

# వరుసగా రెండో ఏడాదీ ఉచితంగా ట్యాబ్‌లు

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం వారికి ఉచితంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. వీటి ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత ప్రమాణాలు సాధించేలా చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా వరుసగా రెండో ఏడాదీ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన ట్యాబ్‌లను ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.750 కోట్ల వ్యయంతో ఐదు లక్షల ట్యాబ్‌లను కొనుగోలు చేసేందుకు ఈ%--%టెండర్‌ను ఆహ్వానించింది. టెండర్ డాక్యుమెంట్‌ను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపించింది.

ప్రివ్యూ అనంతరం పారదర్శకంగా తక్కువ కోట్ చేసిన వారిని ఎంపిక చేసి మళ్లీ రివర్స్ టెండరింగ్‌ను నిర్వహించనుంది. ఇందులో తక్కువ కోట్ చేసిన వారికి ట్యాబ్‌ల సరఫరాను అప్పగించనుంది. గతేడాది ట్యాబ్‌లను బైజూస్ కంటెంట్‌తో ప్రీలోడ్ చేయించి 8వ తరగతి విద్యార్థులకు అందించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా 8వ తరగతి విద్యార్థులకు ఐదు లక్షల ట్యాబ్‌లను ఉచితంగా అందించనుంది.

**ఆఫ్‌లైన్‌లోనూ వీడియో పాఠ్యాంశాలు**

8వ తరగతి విద్యార్థులు ఈ ట్యాబ్‌ల ద్వారా నిర్వహించే అభ్యసనాన్ని పర్యవేక్షించేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం విశేషం. ట్యాబ్‌కు ఒకసారి చార్జింగ్ పెడితే 10 గంటలపాటు బ్యాటరీ బ్యాకప్ ఉంటుంది. ఇంటర్‌నెట్‌తో సంబంధం లేకుండా ఆఫ్‌లైన్‌లో వీడియో పాఠ్యాంశాలను అభ్యసించేలా ప్రీలోడెడ్ కంటెంట్‌తో ఈ ట్యాబ్‌లను అందిస్తారు. 3 ఏళ్ల పాటు వీటికి వారెంటీ ఉంటుంది. పదో తరగతి వరకు విద్యార్థులు ఈ ట్యాబ్‌ల ద్వారా పాఠాలు అందుకుంటారు. మధ్యలో ట్యాబ్‌ల్లో ఏదైనా సమస్య వచ్చినా సరఫరా చేసిన సంస్థ తిరిగి సరిచేసి ఇస్తుంది. పిల్లలను పక్కదారి పట్టించే ప్రమాదకర వెబ్‌సైట్‌లు ఓపెన్ కాకుండా ప్రత్యేకమైన లాకింగ్ వ్యవస్థను కూడా ట్యాబ్‌ల్లో ఏర్పాటు చేశారు. సిమ్ స్లాట్‌ను లాక్ చేయడంతో ఓపెన్ కాదు. ఆఫ్‌లైన్‌లో మాత్రమే బైజూస్ యాప్ ఓపెన్ అయ్యే విధంగా ఏర్పాటు చేశారు. గూగుల్ వంటివి ఓపెన్ అయినా వాటిలో కేవలం విద్యార్థులు అదనపు సబ్జెక్టు అంశాలను నేర్చుకోవడానికే అవకాశం ఉంటుంది.

**గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫిర్యాదులకు అవకాశం..**

విద్యార్థులకు అందించే ఒక్కో ట్యాబ్ 8.7 అంగుళాల టచ్ స్క్రీన్, కనీసం 3 జీబీ ర్యామ్, 32 జీబీ రోమ్ కలిగి ఉండాలని ప్రభుత్వం టెండర్ డాక్యుమెంట్‌లో స్పష్టం చేసింది. సరఫరా చేసిన 30 రోజుల్లోగా ట్యాబ్‌లో లోపాలుంటే దాని స్థానంలో కొత్త ట్యాబ్‌ను ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ట్యాబ్‌లో రిపేరు వస్తే ఏడు రోజుల్లోగా సరిచేసి ఇవ్వాలనే నిబంధన విధించింది. ట్యాబ్‌ల్లో లోపాలుంటే గ్రామ, వార్డు సచివాలుయాల ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఏడు రోజుల్లోగా లోపాలను సరిచేసి ట్యాబ్‌లను అందించాలని టెండర్ డాక్యుమెంట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ట్యాబ్‌లన్నీ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు ఉండాలని.. ఇందులో ఎక్కడా రాజీపడేది లేదని పేర్కొంది. నిర్ధారించిన ప్రమాణాల మేరకు సరఫరా చేయకపోతే బ్లాక్‌లిస్ట్‌లో కూడా ఉంచనున్నట్లు తెలిపింది.

# జగిత్యాలలో పాటలు పాడుతూ ఏఎన్ఎంల నిరసన

**వర్షంలో తడుస్తూ హక్కుల కోసం పోరాటం**

**గౌర్నమెంట్లో మిమ్మల్ని ఎందుకు కలుపడంలేదని మండిపాటు**




**జగిత్యాల టౌన్ సమ సమాజం:**జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎడతేరిపి లేకుండా వర్షం కురుస్తున్న పట్టు వదలని విక్రమార్కుల్ల తమ హక్కుల సాధన కోసం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లు తడుస్తూనే నిరసన దీక్ష కొనసాగించారు.వర్షంలో తడుస్తూ నిరసన చేస్తున్న ఏఎన్ఎం ల దగ్గరికి స్థానికులు వెళ్లి మీ సమస్యలను కేసీఆర్ ఎందుకు పరిష్కరించడం లేదని మీ ఉసురు తగులుతదని శాపనార్థలు పెట్టారు. మహిళలై ఉండి కుటుంబాలను వదిలిపెట్టి కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన మీ నౌకర్లను గౌర్నమెంట్ లో ఎందుకు కలపడం లేదని పలువురు వృద్ధ మహిళలు దుయ్యబట్టారు. గత కొన్నిరోజులుగా తమ సర్వీస్ ను క్రమబద్ధికరించాలని కోరుతూ ఏఎన్ఎం లు వివిధ రీతుల్లో నిరసనలు తెలుపుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజు చేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు శనివారం జగిత్యాల జిల్లాలోని ఏఎన్ఎంలు నాల్గవ రోజు వర్షం కురుస్తున్న తమను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలు పాడుతూ వినూత్న రీతిలో సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఏఐటీయూసి అనుబంధంగా ఉన్న రాష్ట్ర ఏఎన్ఎం ల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నేతృత్వంలో ఏఎన్ఎం లు ఏ.పద్మ, శిరీష, మేరీ, నీరజ, సంధ్య, శైలజ, జమున, ఎలిజబెత్, స్వరూప, గణిత, జయప్రద, సుమలత, ఊర్మిళ, సరోజ, విజయలక్ష్మి, రజిత, శారద తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**విద్యార్థుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటం**

**విద్య కాషాయికరణ, ప్రయివేటీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలి.**

**దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**జగిత్యాల,సమ సమాజం:** పెండింగ్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాకుండ విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల పట్టణంలో ఎఐఎస్ఎఫ్ జనరల్ బాడీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అద్యక్షులు సమీర్ అధ్యక్షతన శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిన దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, పెండింగ్ లో ఉన్నా స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రెండు ఏళ్లుగా అందించకుండా తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. పై చదువులకు వెళ్ళాలంటే యాజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నాయని ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వటం లేదని ఇటువంటి సందర్భంలో విద్యార్థులు ఉన్నత చదువులు ఎలా సాగుతాయని మణికంఠ రెడ్డి మండి పడ్డారు. అలాగే సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచామని ప్రకటనలు తప్ప జీవో జారీ చేయలేదని,మంచి భోజనం అందించడానికి ఇప్పటికీ ఇంకా టెండర్లు కూడా వెయ్యలేదని తెలిపారు. గత ఏడాది నుండి బిల్లులు రావడం లేదని వార్డెన్లు మొరపెట్టుకున్నారని,నూతన సొంత పక్క భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా కాషాయీకరణ, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో




ప్రగతి భవన్ ముట్టడిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు సమీర్, అక్రమ్, ఉపాధ్యక్షులు మేకల సంజయ్, బచ్చల రమేష్, జిల్లా కార్యదర్శి పవన్, వంశీ, షారుఖ్, సోషల్ మీడియా కన్వీనర్ శివ సాయి రెడ్డి నాయకులు గణేష్, మహేందర్, అఖిల్, రాహుల్, రంజిత్,జస్వంత్, అభిరామ్, రోహిత్ సహా వివిధ మండలల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



# గోదాం, షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**జగిత్యాల రూరల్, సమ సమాజం:**జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నాబార్డ్ మరియు పాక్స్ నిధులతో నిర్మించిన గోదాంను,షాపింగ్ కాంప్లెక్స్ ను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత,తెస్కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్ రావు లు ప్రారంభించారు.అనంతరం పాక్స్ చైర్మన్ సందీప్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై రూపొందించిన పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,ఏఎం సి చైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి,కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,పాక్స్ చైర్మెన్లు,సర్పంచ్లు,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు దొంగ తనం కేసులో నలుగురు అరెస్ట్



**సమ సమాజం:** ఓ కారు దొంగతనం కేసులో నలుగురిని అరెస్టు చేసిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ అచ్చ కిరణ్ కుమార్ విలేకరుల సమావేశంలో కారు దొంగతనం చేసిన నలుగురిని విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి రాజశేఖర్ వేణు తిరుపతి గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ కు చెందిన పిల్లి బాబు కలిసి ఈనెల 14న చందు చందుర్తి మండల కేంద్రానికి చెందిన జలంధర్ కు చెందినఎపి,23.1222 అనే నెంబర్ గల కారును దొంగతనం చేశారు.దింతో బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తమ సిబ్బంది ని జగిత్యాల,సిద్ధిపేట ఏరియాలో కారు కీ తయారు చేసేవారిని అరా తీశారు.దింతో కొందరు ఇచ్చిన సమాచారం తో కారులో కోరుట్ల వైపు వెళ్తుండగా లింగం పేట వద్ద పట్టుకొని అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకువచ్చి మీడియా ముందు ప్రవేశ పెట్టారు. సి ఐ వెంట ఎస్సై అశోక్,సిబ్బంది ఉన్నారు.దింతో.సి.ఐ తమ సిబ్బందిని అభినందించారు.

# జిహెచ్ఎంసి కార్మికులకు మద్దతుగా ఎస్వీ కృష్ణ ప్రసాద్. ఎం.సునీల్ బాబు.



**ఎల్బీనగర్ ఆగస్టు 19/సమ సమాజం:** ఎల్బీనగర్ జి హెచ్ ఎం సి కమిషనరేట్ ఆఫీసు వద్ద పారిశుద్ధ్య కార్మికులు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తాఅని ఇచ్చిన హామీ నెరవేర్చనందుకు గాని ధర్నాకి కూర్చున్న కార్మికులకు మద్దతుగా ఎల్బీనగర్ నియోజకవర్గ తెలంగాణ టిడిపి ఇన్చార్జి ఎస్వీ కృష్ణ ప్రసాద్ మరియు యం.సునిల్ బాబు గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షులు ఎల్బీనగర్ నియోజకవర్గం మునిసిపల్ కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం అయినా టి డి పి నాయకులు మరియు టిఎన్టియుసి నాయకులు, తెలుగు మహిళ నాయకులు పాల్గొన్నారు .

# 5 కె రన్ . ఐ ఓటు ఫర్ ష్యూర్

**ఎల్బీనగర్ ఆగస్టు 19/సమ సమాజం:** ఐ ఓటు ఫర్ ష్యూర్ ' నినాదంతో 5కె రన్ కార్యక్రమంలో భాగంగా జీ.హెచ్.ఎం.సీ.అధికారులు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నుంచి చింతలకుంట వరకు 5కె రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.అర్హత గల వారందరినీ ఓటరుగా నమోదు చేయడంతోపాటు,తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు తప్పుల సవరణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను ఇట్టి కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు.రాజ్యాంగం మనకు ఓటు హక్కు కల్పించింది.ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఓటింగ్ రోజు సెలవుదినం కాకుండా మన హక్కుల పరిరక్షణ కోసం విధిగా ఓటింగ్ లో పాల్గొనాలి అని కోరారు.కావున ప్రజలందరికి ఒకటే విజ్ఞప్తి.మీరందరు ఎన్నికల సమయంలో ఓటింగ్ లో పాల్గొని సరిఅయిన నాయకుడిని ఎన్నుకోండి.గత 25 సంవత్సరాలుగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని జరిగిన ఎన్నికల్లో కేవలం 40%-49% నమోదు కావడం జరిగింది.కావున వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలి అని కోరారు. అభివృద్ధి చేసే నాయకుడిని,పార్టీలను ఎన్నుకోవాలి అని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ, తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ సర్కిళ్ళ డిప్యూటీ కమిషనర్లు రవీందర్ కుమార్, దశరథ, అరుణ, ఎల్.బి.నగర్ ఏ.సి.పీ.జానకి రెడ్డి, పలువురు ఇన్స్పెక్టర్లు, ఎం.ఆర్.ఓ.లు, జీ.హెచ్.ఎం.సీ.అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**చెరువులు, వాగుల వద్దకు వెళ్ళద్దు**

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల టౌన్/ సమ సమాజం:** వాతావరణ శాఖ వారు భారీ వర్షాలు దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు. రెడ్ అలర్ట్ వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దన్నారు.ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద, వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడద అన్నారు.

# నూతన తహసిల్దార్లను సన్మానించిన జిల్లా టీఎన్జీవోలు



**జగిత్యాల,సమ సమాజం:** జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పరిపాలనాధికారిగా బదిలీపై వచ్చి విధులలో చేరిన హనుమంతరావును, జగిత్యాల జిల్లాలో ఇటీవల తహసీల్దారులుగా పదోన్నతి పొంది విధులలో చేరిన హకీమ్, వహీదుద్దీన్, రమేష్ లను శనివారం టీఎన్జీవో జగిత్యాల జిల్లా కమిటీ పక్షాన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి లు మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల, అధికారులందరి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. వారి వెంట టీఎన్జీవో నాయకులు సాహిద్ బాబు, రవీందర్, హకీమ్, రవికుమార్, మధుకర్, ప్రమోద్, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, ముజాహిద్ ఖాన్, రాజేందర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్ని సన్మానించిన సిబ్బంది



రుద్రంగి కెడిసిసి బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బ్యాంక్ సిబ్బంది శాలువా కప్పి బొకేతో సన్మానించారు.రుద్రంగి బ్రాంచ్ నుండి కొండగట్టు మాల్యాల బ్రాంచ్ కి బదిలీపై వెళ్తున్నాట్టు తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ 2 సంవత్సరలుగా రుద్రంగి మేనేజర్ గా పని చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు.తనకు సహకరించిన బ్యాంక్ సిబ్బందికి ఖాతాదారులకు దాన్యవధాలు తెలిపారు.....

# కలుపు మొక్క నివారణపై రైతులకు అవగాహన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు బాబు జగ్జీవన్ వ్యవసాయ కళాశాల జిల్లెల విద్యార్థుల ఆధ్వర్యంలో రుద్రంగి రైతులకు వయ్యారి భామ కలుపు మొక్కల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ.వయ్యారి భామ కలుపు మొక్క వల్ల పంటలకు జరిగే నష్టాల గురించి అలాగే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అర్థమయ్యే విదంగా వివరించి చెప్పడం జరిగిందన్నారు.వయ్యారి భామ కలుపు మొక్క పూత రాకముందే గమనించి మొక్కను తొలగించాలని పూత రావడం వల్ల కలుపు మొక్క వ్యాప్తి చెందుతుందని అన్నారు.వయ్యారి భామ మొక్కను తొలగించిన వెంటనే నిప్పుతో కాల్చేయాలని రైతులకు సూచించారు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in